మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తప్పు చేసి మరొకరిపై నిందలా?

- ఆదర్శనగర్‌లో పట్టాలిచ్చిందే కాంగ్రెస్ హయాంలోనే..
- నేడు అక్రమ కట్టడాలంటూ అంధుల ఇండ్లు కూల్చివేత
- అండగా నిలిచిన మాజీ మంత్రిపై ఆరోపణలా?
- దమ్ముంటే ఎల్లమ్మ ఆలయానికి ప్రమాణానికి రావాలి
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతల ఆగ్రహం

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 16 : అభంశుభం తెలియని పేదల ఇండ్లను కూల్చి చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కార్యకర్తలతో ఆరోపణలు చేయిస్తున్నాడని గ్రంథాలయాల సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న విమర్శించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని క్రిస్టియన్‌పల్లి ఆదర్శకాలనీలో గత నెల 29వ తేదీన రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాల పేరుతో సర్వేనెంబర్ 523లో అంధుల చెందిన 73ఇండ్లను నేలమట్టం చేశారన్నారు. మానవతా దృక్పథంతో అంధులకు మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలిస్తే సహించలేక ఆయనపై లేని అభండాలు మోపుతున్నారని మండిపడ్డారు. 2006లో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రస్తుతం పట్టాలు ఇచ్చి అనుమతులు ఇచ్చి నేడు అవే ఇండ్లను కూల్చడం ఎంత వరకు న్యాయమన్నారు. తమ తప్పును ఇతరులపై నెట్టేందుకు మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్‌పై ఆరోపణలు చేస్తున్నారని, నిజంగానే అయన చేసినట్టు నిరూపించేందుకు దమ్ముంటే ఎల్లమ్మ ఆలయానికి రావాలని.. అందుకు మేం సిద్ధమని సవాల్ విసిరారు. ఎలాంటి ఆధారం లేని అంధులను రోడ్డున పడేసి కనీసం వారి కుటుంబాల గురించి కూడా పట్టించుకోని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అండగా నిలిచిన వారిపై ఆరోపణలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ మంత్రి కుటుంబంపై అనవసరమైన ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని, పెద్ద ఎత్తున్న ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రహీమాన్, గణేశ్, కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నచెరువు అలుగుకు మరమ్మతులు

మరమ్మతు పనులు చేయిస్తున్న డీఈ

నవాబ్‌పేట, సెప్టెంబర్ 16 : మండలంలోని కూచూర్ చిన్నచెరువు అలుగుకు ఇరిగేషన్ అధికారులు సోమవారం మరమతులు చేపట్టారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'చెరువుకు చిల్లు' అనే కథనం ప్రచురితమైంది. దీంతో సోమవారం సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఇరిగేషన్ డీఈ నారాయణ చిన్న చెరువు వద్దకు వెళ్లి ఇరిగేషన్ శాఖ సిబ్బంది(లష్కర్)తో అలుగుకు పడ్డ చిల్లు, గండ్లను పూడ్చివేయించారు. వరద తగ్గిన తర్వాత కొత్త అలుగు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని డీఈ వివరించారు.

బాలగంగాధర్ తిలక్ విగ్రహావిష్కరణ

బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 16 : భారత జాతీయోద్యమ పిత బాలగంగాధర్‌తిలక్ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అశోక్‌టాకీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాలగంగాధర్ తిలక్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాజ్యం నా జన్మహక్కు అని నినదించిన స్వాతంత్ర్య సమరయోధుడు తిలక్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్తదానం, విద్యాదానం గొప్పవి..

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 16 : రక్తదానం, విద్యాదానం ఎంతో గొప్పవని, వీటిని మించిన దానం మరొకటి లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని రామయ్యబౌలి అల్మాస్ ఫంక్షన్ హాల్‌లో మహబూబ్‌నగర్ టీం సోషల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి వరం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, సెప్టెంబర్ 16 : రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లలను ఆదుకునేందుకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథాకాలు వరం లాంటివని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 97మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పేద కుటుంబంలో ఆడపిల్ల పెండ్లి చేయాలంటే అప్పు చేయాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయం కొంత ఉపశమనం కలిగిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎల్లయ్య, డీటీ దీప్తి, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Mudireddypally Village కి చెందిన U. Venkataiah S/o U. Sayanna, aged 52 years, Occ: Business, R/o H.No. E-144, Mudireddypally village, Rajapur, Mahabubnagar Dist., **Applicant / Borrower,** 1. Smt. Undekoti Amrutha W/o Venkataiah, aged 45 years, Occ: House wife, R/o H.No. E-144, Mudireddypally Village, Rajapur, Mahabubnagar Dist, 2. Smt. Kosgi Sridevi W/o K. Srinivas, aged 39 years, Occ: House hold, R/o H.No. 7-170, Venkateshwara colony, Pargi Mandal, R.R. Dist., **Co-borrowers / jointProperty holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు పెడ్మాల్టి ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత పేర్కొన అక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part and parcel of Open house plot No. 19 total extent 214 sq. yards, in Sy.No. 269/AA, situated within the limits of Palkonda, Mahabubnagar Dist. **Bounded by: East:** 25 ft road. **West:** Land of others, **North:** plot no. 20, **South:** plot no. 18

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

పాలమూరు : పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు : వేదికపై ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఊట్కూర్‌లో నిమజ్జనానికితరలివెళ్తున్న గణనాథులు

పాలమూరు : నిమజ్జన ర్యాలీలో డ్యాన్స్ చేస్తున్న యువకులు

నవాబ్‌పేట : గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న సత్రోనిపల్లి తండావాసులు

- భక్తిశ్రద్ధలతో గణనాథుల నిమజ్జనం
- వీధుల మీదుగా ఉత్సాహంగా శోభాయాత్ర
- డీజే పాటలకు స్టెప్పులేస్తూ అలరించిన యువత
- ఆకట్టుకున్న మహిళల కోలాటాలు

హన్వాడ మండలం టంకర చెరువులో వినాయకులను నిమజ్జనం చేస్తున్న భక్తులు

జడ్చర్లలో అన్నం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

వెళ్లి రావయ్యా.. బొజ్జ గణపయ్యా

జడ్చర్లలోని శివాలయం వీధిలో గణనాథుల ఊరేగింపు..

పాలమూరు, సెప్టెంబర్ 16 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సోమవారం వినాయకుడి నిమజ్జన ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు పూజలందుకొన్న గణనాథులను ఉత్సాహంగా ఊరేగింపు చేపట్టి నిమజ్జనానికి తరలించారు. కొలాటాలు, అడుగుల భజనలు, డ్యాన్స్‌లతో అలరించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు బందోబస్తు పర్యవేక్షించారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, సెప్టెంబర్ 16 : తొమ్మిది రోజులపాటు విశేష పూజలనందుకున్న గణపయ్యలను సోమవారం ఊట్కూరు పెద్ద చెరువుతోపాటు ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎస్సీ యోగేశ్ గౌతమ్, డీఎస్పీ లింగయ్య, సీఐలు చంద్రశేఖర్, రామ్‌లాల్, ఎస్సై కృష్ణంరాజు బందోబస్తును పర్యవేక్షించారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

హన్వాడ, సెప్టెంబర్ 16 : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని టంకర, చిన్నదర్పల్లి, హన్వాడలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, సెప్టెంబర్ 16 : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం వినాయక మండపాల వద్ద అన్నదానం నిర్వహించారు. మండలంలోని గుడెబల్లూర్‌లో భజరంగ్ యూత్, ఎస్ఏవైఎఫ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

లడ్డూ వేలం రూ.లక్షా 55వేలు

మరికల్, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంలోని హన్మాన్‌వాడ వినాయక విగ్రహం వద్ద వీరన్న రూ.లక్షా 55వేల 116లకు లడ్డూను వేలంలో దక్కించుకున్నాడు. అలాగే ఫ్రెండ్స్ వినాయక మండపం వద్ద అంజనేయులు రూ.లక్షా 25,116లకు లడ్డూను దక్కించుకున్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనం సోమవారం ఘనంగా నిర్వహించారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్ 16 : మండలంలోని సత్రోనిపల్లితండాలో గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. కొల్లూరు శివారులోని పెద్ద చెరువులో గణనాథుడిని నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాయకులు చందర్‌నాయక్, తుల్సీరాంనాయక్, సేవ్యానాయక్, రత్నబాబునాయక్, మహేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

నారాయణపేట/రూరల్, సెప్టెంబర్ 16 : గణేశ్ నిమజ్జన శోభాయాత్రను మంగళవారం నిర్వహించనుండగా, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. సోమవారం ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నిమజ్జనం చేసే చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశామని, ఇద్దరు డీఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు.

బాంబు స్క్వాడ్స్ తనిఖీలు..

గణేశ్ నిమజ్జన ఉత్సవాల సందర్భంగా ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా మండపాలు, ప్రార్థన మందిరాలు, నిమజ్జనం చేసే చెరువులు, ప్రధాన చౌరస్తాల్లో బాంబు డిస్పోజబుల్ స్క్వాడ్స్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

నారాయణపేట మండలంలోని జాజాపూర్, అప్పిరెడ్డిపల్లి, కోటకొండ, అభంగాపూర్, బండగొండ తదితర గ్రామాల్లో నిమజ్జనం చేశారు.

రూ.2,01,116లకు లడ్డూను దక్కించుకున్న పాలాది రమేశ్

కనుల పండువగా శోభాయాత్ర..

జడ్చర్ల, సెప్టెంబర్ 16 : జడ్చర్ల మున్సిపాలిటీలో గణేశ్ విగ్రహాల నిమజ్జన కనుల పండువగా నిర్వహించారు. పాతబజార్‌లో ఉట్లు కొట్టారు. విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో బాదేపల్లి నేతాజీచౌక్‌లో స్వాగతతోరణం ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేసే నాగసాల చెరువు వద్ద రెండు భారీ క్రేన్ల సాయంతో విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. సిగ్నల్‌గడ్డ వద్ద ముదిరాజ్ వినాయక నిమజ్జన ఉత్సవ కమిటీ తరపున ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ప్రారంభించారు. మహబూబ్‌గనర్ అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ నర్సింహులు, జడ్చర్ల సీఐ ఆది రెడ్డితోపాటు మరో సీఐలు, ఎస్సైలు, 70 మంది పోలీసులతో బందోబస్తును నిర్వహించారు.

రూ.2,00116 పలికిన లడ్డూ..

జడ్చర్లలో సాయినగర్ కాలనీలో నిర్వహించిన వేలం పాటలో వినాయక లడ్డూ రూ.2,00,116 పలికింది. ఈ లడ్డూను ఆలయ ధర్మకర్త పాలాది రమేశ్ దక్కించుకున్నారు. బ్యాండుమేళాలతో లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు.

జడ్చర్ల నేతాజీచౌక్‌లో విగ్రహాల ఊరేగింపు..

జడ్చర్లలో మహిళల కోలాటం..

జడ్చర్ల : స్వాగత తోరణం వద్ద కమిషనర్ రాజయ్యతో వీహెచ్‌పీ నాయకులు

జడ్చర్ల : యువకులు, చిన్నారుల డ్యాన్స్..

పాలమూరు : అడుగుల భజన..

పాలమూరు : యువకుడి విన్యాసం

పాలమూరు : డ్యాన్స్ చేస్తున్న భక్తులు

పాలమూరు : విగ్రహ ఊరేగింపులో భక్తుల డ్యాన్స్

ధన్వాడ : గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు

కోటకొండలో వినాయకునికి పూజలు చేస్తున్న ఎస్సీ యోగేశ్‌గౌతమ్

నేడు ప్రజాపాలన దినోత్సవం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 16 : ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మంగళవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పతాకావిష్కరణ చేస్తారని తెలిపారు. అంతకుముందు ఉదయం 9:15గంటలకు అమరవీరుల స్మారక స్థూపానికి నివాళులు అర్పించే కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బాలానగర్, సెప్టెంబర్ 16 : అన్నివర్గాల ప్రజలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు పూర్తిస్థాయిలో అందించేందుకు కృషి చేస్తానని ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం బాలానగర్‌లో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతి పోలింగ్ బూత్‌స్థాయిలో 200 సభ్యత్వాలు చేయించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం వైస్ చైర్మన్ పద్మజా రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విరమించిన జీపీ కార్మికులు

మహ్మదాబాద్, సెప్టెంబర్ 16 : ఏడాదిపాటు వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని మహ్మదాబాద్ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు 4రోజుల నుంచి సమ్మె బాట పట్టారు. సోమవారం రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి వారితో మాట్లాడి సమ్మె విరమించాలని కోరారు. మంగళవారం ఒకొక్కరికి రూ.50వేల చొప్పున పంచాయతీ కార్యదర్శి ఇవ్వడానికి ఒప్పుకోగా, సమ్మె విరమించారు.

కేఎల్ఐ కాల్వకు మరమ్మతులు

మిడ్జిల్, సెప్టెంబర్ 16 : రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేఎల్ఐ కాల్వ మరమ్మతులు చేపట్టినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మున్ననూర్ గ్రామం వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేఎల్ఐ కాల్వ తెగిపోయింది. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశాల మేరకు మరమ్మతు పనులు పూర్తి చేశారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

భూత్పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

దేవరకద్ర, సెప్టెంబర్ 16 : మండల కేంద్రంతోపాటు మండలంలోని గోపన్‌పల్లి, హజిల్లాపూర్, కోయిల్‌సాగర్, బస్వాపూర్, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక ప్రార్థన చేశారు.

అడ్డాకుల, మూసాపేటలో..

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 16 : అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, కందూరు, పొన్నకల్, రాచాల, శాఖాపూర్ తదితర గ్రామాల్లో, మూసాపేట మండల కేంద్రంతోపాటు, జానంపేట, వేముల, కొమిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో సోమవారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, సెప్టెంబర్ 16 : భూత్పూర్‌తో పాటు అమిస్తాపూర్, తాటిపర్తి, కరివెన, వెల్కిచర్ల, కొత్తమొల్గర గ్రామాల్లో సోమవారం మిలాద్ ఉన్ నబీ నిర్వహించారు. ఆదివారం రాత్రి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం మహ్మద్ ప్రవక్త సూక్తులను స్మరిస్తూ ర్యాలీ నిర్వహించారు.

సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థినులు

మక్తల్, సెప్టెంబర్ 16 : సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీల్లో నారాయణపేట జిల్లా విద్యార్థులు సత్తా చాటినట్లు సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం సోమవారం తెలిపారు. ఈనెల 14, 15 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన దక్షిణ భారత దేశ సౌత్‌జోన్ పోటీల్లో ఇండియా ఉమెన్స్ రోడ్ స్పీడ్ 10కిలోమీటర్ల సైకిల్ పోటీల్లో నారాయణపేట జిల్లా నుంచి 22మంది బాలబాలికలు పాల్గొన్నారన్నారు. సబ్ జూనియర్ విభాగంలో అనిత మూడో స్థానం, ఐదో స్థానంలో సి.అక్షయ, ఎనిమిదవ స్థానంలో గాయత్రి, వి.లావణ్య 11వ స్థానం, పల్లవి 14వ స్థానం, జైత్ర 17వ స్థానం వీరితోపాటు మరో నలుగురు ప్రతిభ చాటారన్నారు. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేశ్, శ్రీనాథ్ చేతుల మీదుగా మెమెంటోలను అందుకున్నారని వెల్లడించారు.

మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి పరామర్శ

శ్వేతారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భూత్పూర్, సెప్టెంబర్ 16 : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి మృతికి భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్ సంతాపం తెలిపారు. తిమ్మాజీపేట మండలంలోని ఆవంచకు వెళ్లి శ్వేతారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

మహెమూద్‌ను పరామర్శిస్తున్న నాయకులు

మక్తల్, సెప్టెంబర్ 16 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహెమూద్ అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతున్నారు. సోమవారం పార్టీ నాయకుడు రాజుల వాసిరెడ్డి మహెమూద్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. పరామర్శించిన వారిలో కౌన్సిలర్ మొగులప్ప, హుస్సేన్, నరసింహ తదితరులు ఉన్నారు.

19న టార్గెట్‌బాల్ జట్టు ఎంపికలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 16 : కోయిలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని క్రీడా ప్రాంగణంలో ఈ నెల 19వ తేదీన ఉదయం 10గంటలకు టార్గెట్‌బాల్ ఉమ్మడి జిల్లా జూనియర్ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాస్, ఉమాశంకర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.